క్లుప్తంగా

యువకుడు బైండోవర్

రాచర్ల: మండలంలోని సోమిదేవిపల్లె పంచాయతీ పరిధి సంగపేట గ్రామానికి చెందిన పిక్కిలి రంగస్వామి అనే యువకుడిని బైండోవర్ చేశారు. అంతేకాకుండా అతడిపై రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు ఎస్ఐ జి.కృష్ణపావని తెలిపారు.

దొనకొండ మండలానికి 100 క్వింటాళ్ల పప్పుశనగలు

దొనకొండ: రబీ సీజన్‌లో రైతులు శనగ పంట సాగుచేసేందుకు మండలానికి 100 క్వింటాళ్ల పప్పుశనగలు మంజూరైనట్లు వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ తెలిపారు. 40 శాతం సబ్సిడీపై రైతులకు అందజేస్తామని, కావాల్సిన రైతులు ఆయా ఆర్‌బీకేలలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు పొలం పుస్తకం, ఆధార్ కార్డుతో ఆర్‌బీకే సిబ్బందిని సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కోరారు.

67 వాహనాలకు 12న వేలం

దర్శి: ఒంగోలు ఉపరవాణా కమిషనర్ ఆదేశాల మేరకు పన్నులు చెల్లించకుండా తిరుగుతూ రవాణా శాఖ తనిఖీల్లో పట్టుబడి సీజ్ చేసిన 67 వాహనాలకు ఈ నెల 12వ తేదీ దర్శిలోని ఎంవీఐ కార్యాలయంలో వేలం నిర్వహించనున్నట్లు మోటారు వాహనాల తనిఖీ అధికారి రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పొదిలి ఆర్టీసీ డిపోలోని 27 వాహనాలు, కనిగిరి ఆర్టీసీ డిపోలోని 31 వాహనాలు, దర్శి అగ్నిమాపక కార్యాలయంలోని 3 వాహనాలు, మార్కాపురం ఆర్టీసీ డిపోలోని 2 వాహనాలు, గిద్దలూరు ఆర్టీసీ డిపోలోని 2 వాహనాలు, కంభం పోలీస్‌స్టేషన్‌లో ఒక వాహనంకు బహిరంగ వేలంపాట జరుగుతుందన్నారు. వాటిలో 20 ఆటో రిక్షాలు, 13 లైట్‌గూడ్స్ వాహనాలు, 4 మ్యాక్సీ క్యాబ్‌లు, ఒక ఈఐబీ, ఒక ట్రాక్టర్, 28 మోటారు సైకిళ్లు ఉన్నట్లు తెలిపారు. సంబంధిత వాహన యజమానులు, ఫైనాన్షియర్లు ఆయా వాహనాలకు చెల్లించాల్సిన పన్నులు, అపరాధ రుసుములు చెల్లించి అక్టోబర్ 10వ తేదీలోగా విడుదల చేయించుకోవాలని సూచించారు. అలా చేయించుకోని వాహనాలకు దర్శి యూనిట్ ఆఫీస్‌లో ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు చెప్పారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం

పొదిలి రూరల్: పేదలకు పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పొదిలి మండలంలోని ఆముదాలపల్లిలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు సౌజన్య, ఆనందబాబు, సుష్మా, శ్రీనివాస్, సీహెచ్ఓ విజయలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ నారు శ్రీనివాసరెడ్డి, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా కృష్ణ

మార్కాపురం: బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా మార్కాపురం పట్టణానికి చెందిన బొంతల కృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శివారెడ్డి నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు నేతలు సన్మానించారు.

రూ.10 లక్షలతో చప్టా నిర్మాణం ప్రారంభం

కురిచేడు: మండలంలోని పడమరవీరాయపాలెం నుంచి వినుకొండ రోడ్డులో చప్టా నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. ఇక్కడ చప్టా కూలిపోయి సుమారు రెండు సంవత్సరాలైంది. గ్రామ సర్పంచ్ బొరిగర్ల శివలక్ష్మి, మాజీ ఎంపీటీసీ బొరిగర్ల గోవిందు జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డికి సమస్య వివరించగా, వారు స్పందించి జెడ్పీ గ్రాంటు నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఆ నిధులతో పనులు ప్రారంభించినట్లు గోవిందు తెలిపారు.

ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలి

తాళ్లూరు (ముండ్లమూరు): ఖరీఫ్‌లో పంటలు సాగుచేసిన రైతులంతా పంట నమోదుతో పాటు ఈకేవైసీ చేయించుకోవాలని వ్యవసాయాధికారి ప్రసాదరావు సూచించారు. తాళ్లూరు మండలంలోని బొద్దికూరపాడు రైతు భరోసా కేంద్రంలో ఈకేవైసీ కార్యక్రమాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈకేవైసీ పెండింగ్ ఉన్న రైతుల వివరాలడిగి తెలుసుకున్నారు. వారందరికీ ఈకేవైసీ చేయించాలన్నారు. ఖరీఫ్‌లో 51 రకాల పంటలను 9,253 ఎకరాల్లో సాగు చేసినట్లు చెప్పారు. 3,356 మంది రైతులు పంట నమోదు చేయించుకున్నట్లు తెలిపారు. 2,465 మంది ఈకేవైసీ చేయించుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బాలకోటయ్య, ఏఈఓ నాగరాజు, వీఏఏ అజ్మీర్, రైతులు పాల్గొన్నారు.

అదుపుతప్పిన లారీ

కంభం: ఎదురుగా వస్తున్న ట్రావెల్స్ బస్సును తప్పించబోయి లారీ అదుపుతప్పి హైవే పక్కనే ఉన్న వైఎస్సార్ విగ్రహాన్ని ఢీకొట్టిన సంఘటన సోమవారం తెల్లవారు జామున ఒంటి గంట సమయంలో జరిగింది. వివరాలు.. కంభం వైపు నుంచి మార్కాపురం వెళ్తున్న ఓ లారీ జంగంగుంట్ల గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న ట్రావెల్స్ బస్సును తప్పించబోయి పక్కనే ఉన్న వైఎస్సార్ విగ్రహాన్ని, ఆ పక్కనే ఉన్న ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఢీకొట్టి పక్కనే ఉన్న టీదుకాణంలోకి దూసుకెళ్లి ఆగింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేక పోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు వరం.. జగనన్న ఆరోగ్య సురక్ష


కంభం: కందులాపురంలో ఓపీలు రాస్తున్న వైద్య సిబ్బంది

ముండ్లమూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం లాంటిదని ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి తెలిపారు. మండలంలోని వేముల సచివాలయం పరిధిలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుచూపుతో పేదల ఆరోగ్యం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని గ్రామస్థాయిలో అందించిన ఘనత మన సీఎంకు దక్కిందన్నారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 442 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు కుమ్మిత వెంకటరెడ్డి, నాయకులు గజ్జల వెంకటరెడ్డి, రామముసలారెడ్డి, స్పెషలిస్టు డాక్టర్లు శ్రీదేవి, వెన్నెల, వైద్యులు జాస్మిన్, మధుశంకర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

తురకపాలెంలో...

తాళ్లూరు మండలంలోని తురకపాలెంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 445 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు సర్పంచ్ గురవారెడ్డి తెలిపారు. తహసీల్దార్ కేవీ ప్రసాద్, వైద్యులు ఖాదర్‌మస్తాన్‌బీ, రాజేష్‌యాదవ్, మౌనిక, ప్రణవి, లీలా మెల్‌ఫోర్డ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆవులమందలో...

కురిచేడు: మండలంలోని ఆవులమంద గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ బీ శంకరరావు, తహసీల్దార్ ఎం.జ్వాలానరసింహం పాల్గొని మాట్లాడారు. వైద్యాధికారి ప్రవీణ్, డాక్టర్లు ప్రవీణ్, సుధారాణి, హేమసుధ, సుప్రియ రోగులను పరీక్షించారు. 339 మంది సాధారణ రోగులతో పాటు 121 మందికి కంటి పరీక్షలు చేసినట్లు డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. అవసరమైన వారికి మందులు, కళ్లజోళ్లు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చలంచర్ల కావేరి, ఎంపీటీసీ చల్లా వీరనారాయణమ్మ, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంగినపూడిలో...

దొనకొండ: మండలంలోని మంగినపూడి సచివాలయం పరిధిలో గల మంగినపూడి, భూమనపల్లి, చిలకలపల్లి, అనంతవరం గ్రామాల్లో వైద్యాధికారి పి.సునీత సమక్షంలో వైద్య సిబ్బంది సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహించారు. సుమారు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. తహసీల్దార్ యం.సువర్ణ, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్ వైద్య సేవలను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రాచగొర్ల మహేష్, విప్పర్ల చిన్న వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మావతి సూచించారు. సోమవారం మార్కాపురం మండలంలోని పెద్దయాచవరంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో గజ్జలకొండ మెడికల్ ఆఫీసర్ పి.సుమితతో కలిసి వైద్య పరీక్షలు నిర్వహించారు. 560 మందిని పరీక్షించి, మందులు పంపిణీ చేసినట్లు డీఎంహెచ్ఓ తెలిపారు. వైద్యులు విష్ణు, సింధూర, రోహిత్ నాయక్ వైద్యశాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు

కొనకనమిట్ల: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు ఎంపీడీఓ అద్దంకి శ్రీనివాసమూర్తి, తహసీల్దార్ షాజిదా, వైద్యాధికారి ఎస్పీ బాలయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గార్లదిన్నె గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్ సిరిపురం పెదకొండయ్య, మాజీ సర్పంచ్ సానికొమ్ము తిరుపతిరెడ్డి ప్రారంభించారు. వైద్యులు బాలయ్య, నరేంద్ర కుమార్, పృథ్వీరాజ్, సురేఖ, గైనకాలజిస్టులు సేవలు అందించారు. విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేశారు.

వైద్య శిబిరాలు

తర్లుపాడు: మండలంలోని చెన్నారెడ్డిపల్లిలో వైద్య శిబిరాన్ని సర్పంచ్ సుబ్బమ్మ, ఎంపీటీసీ వెంకటయ్య, స్థానిక నాయకులు శ్రీకాంత్‌రెడ్డితో కలిసి సింగిల్ విండో చైర్మన్ సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. ఎంపీడీఓ నరసింహులు మాట్లాడుతూ.. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం జగన్ కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే పశ్చిమ ప్రకాశానికి ముఖ్యమంత్రి మెడికల్ కళాశాల మంజూరు చేశారని గుర్తు చేశారు. ఐసీడీఎస్ స్టాల్లో పౌష్టికాహారం రుచిచూశారు. డాక్టర్ సింధూజ, డాక్టర్ హరీష్ ఆధ్వర్యంలోని స్పెషలిస్టుల వైద్యుల బృందం ప్రజలకు వైద్యసేవలు అందించింది. సర్పంచ్‌లు రామిరెడ్డి, మీరయ్య, వెంకటరెడ్డి, ఎంపీటీసీ పార్వతీ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: మండలంలోని కోనపల్లెలో జగనన్న సురక్ష మెడికల్ క్యాంపు సోమవారం నిర్వహించారు. వైద్య నిపుణులు రమేష్‌కుమార్, ఇమ్రాన్ ఆజాద్, మహబూబ్‌వలి, వైష్ణవీ ఆధ్వర్యంలో 408 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తహసీల్దార్ డీవీబీ వరప్రసాద్, ఎంపీడీఓ పార్వతి, సర్పంచ్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి రమణయ్య, పీహెచ్‌సీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఎంపీడీఓ హేమలత అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని తిమ్మాపురంలో వైద్య సిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం తమ బాధ్యతగా భావించి ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తోందన్నారు. వలంటీర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకునేందుకు ఇంటింటా తిరుగుతూ వారి ఆరోగ్య వివరాలు సేకరించి అనారోగ్యానికి గురైన వారిని గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. డాక్టర్లు ఖాదరయ్య, మానస, వైస్ ఎంపీపీ నోబెల్, సీడీపీఓ జ్యోతి, గ్రామ సర్పంచి పసుపుల మల్లేశ్వరయ్య, ఈఓఆర్డీ చెన్నారావు, పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: పేదలకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ నాసర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్నదోర్నాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలైన ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు. తహసీల్దార్ వేణుగోపాల్‌రావు, ఎంఈఏ, మస్తాన్‌నాయక్, వైఎస్సార్ సీపీ నాయకులు జంకె సుబ్బారెడ్డి, చింతల చెరువు సుబ్బారెడ్డి, ఎంపీటీసీ చింతల చెర్వు వెంకటరెడ్డి, గుండారెడ్డి మల్లికార్జు రెడ్డి, చింతలచెర్వు రామిరెడ్డి, పెద్దిరాజులుతో పాటు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కంభం: పేద ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా చేసే బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. సోమవారం స్థానిక కందులాపురం-2 సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. స్పెషలిస్టు వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్, డాక్టర్ షేక్ అక్తర్ రసూల్, డాక్టర్ పద్మావతి బాయి, డాక్టర్ విజయచంద్ర, డాక్టర్ కావ్యలు వైద్యశిబిరంలో పాల్గొన్నారు. రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఈసీజీ, రక్త పరీక్షలు నిర్వహించారు. సమస్యలు ఉన్న వారిని ఒంగోలు రిమ్స్, నెట్ వర్క్ ఆస్పత్రులకు సిఫారసు చేశారు. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, కందులాపురం సర్పంచ్ బత్తుల తిరుపాలమ్మ (రజని), వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాచర్ల: ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష పేదలకు శ్రీరామ రక్షలాంటిందని రాచర్ల సర్పంచ్ సగినాల రాయలమ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రం రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని వివరించారు. జగనన్న ఆరోగ్య సురక్షలో 420 ఓపీ వచ్చినట్లు తెలిపారు. గిద్దలూరు స్పెషలిస్ట్ డాక్టర్ షేక్ అదాం, ఈఎన్‌టీ స్పెషలిస్ట్ డాక్టర్ షేక్ అయేషా, అనుమలవీడు, ఆకవీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు కమలాదేవి, షేక్ ఖాదర్‌బాషా, కంటి డాక్టర్ సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీవో కె.కవితా చౌదరి పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం

పొదిలి రూరల్: పేదలకు పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పొదిలి మండలంలోని ఆముదాలపల్లిలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు సౌజన్య, ఆనందబాబు, సుష్మా, శ్రీనివాస్, సీహెచ్ఓ విజయలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ నారు శ్రీనివాసరెడ్డి, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


ఆముదాలపల్లిలో వైద్య శిబిరానికి హాజరైన ప్రజలు


వైద్య పరీక్షలు చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మావతి


ఐసీడీఎస్ స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ, సర్పంచ్‌లు


వేములలో రోగులకు కిట్లు అందజేస్తున్న ఎంపీపీ, అధికారులు


తురకపాలెంలో వైద్యులతో మాట్లాడుతున్న సర్పంచ్ గురవారెడ్డి


పెద్దదోర్నాల: చిన్నదోర్నాలలో..


మంగినపూడిలో అంగన్‌వాడీలు తయారు చేసిన పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ


బేస్తవారిపేట: వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది


గార్లదిన్నెలో కళ్లజోళ్లతో విద్యార్థులు

ఎఫర్డ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

పెద్దదోర్నాల: మండల పరిధిలోని పెద్దబొమ్మలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎఫర్డ్, ఈకేఏఎం, యూయూఎస్ఏతో పాటు పీజీఎస్ఎఫ్ సంస్థల ఆర్థిక సాయంతో బాలికలకు 30 సైకిళ్లు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ బాలికల పట్ల ఎఫర్డు సంస్థ చూపిస్తున్న దాతృత్వం అభినందనీయమన్నారు. ఎఫర్డ్ సంస్థ చైర్మన్ జె.మోహనరావు, శ్రీమతి అనూరాధ, గండి వీరయ్య, ఏరియా కో ఆర్డినేటర్ జిగీష, ఉపాధ్యాయులు పాల్గొని 30 మంది బాలికలకు సైకిళ్లు పంపిణీ చేశారు.


సైకిళ్లతో పాఠశాల విద్యార్థినులు

మంచినీటి సమస్య పరిష్కరించాలి

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు ఎస్సీ కాలనీ వాసులు మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఒంగోలు–గిద్దలూరు రహదారిపై ధర్నా చేశారు. పదిహేను రోజులుగా నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సుమారు రెండు గంటలపాటు వాహనాలు నిలిచిపోయాయి. ఎస్సైలు బ్రహ్మనాయుడు, వెంకటసైదులు వచ్చి కాలనీవాసులకు సర్దిచెప్పారు. ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, సర్పంచ్ పి.సుఖదేవ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నారాయణస్వామి, పంచాయతీ అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో కాలనీవాసులు శాంతించారు. ఇంటింటి కుళాయి కనెక్షన్లు ఇచ్చే వరకు ట్యాంకర్లతో నీరందిస్తామని అధికారులు స్పష్టం చేశారు.


కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ, సర్పంచ్

డ్రాపౌట్ విద్యార్థులకు జగనన్న విద్యాకానుకలు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించిన ఎంఈఓలు కావడి వెంకటేశ్వర్లు, జింకా వెంకటేశ్వర్లు సోమవారం జగనన్న విద్యాకానుకలు అందజేసి పాఠశాలలో చేర్పించారు. పట్టణంలోని నల్లబండ బజారు, కొంగలవీడు రోడ్డులో నివాసం ఉంటున్న నలుగురు చిన్నారులు బడి మానుకుని ఇంటి దగ్గర ఉంటున్నట్లు తెలుసుకుని వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు వెళ్తే వారి జీవితాలతో పాటు మీ జీవితాల్లో మార్పులు వస్తాయని చెప్పి చిన్నారులను పాఠశాలల్లో చేర్పించారు. పదో తరగతి చదివి చదువు మానేసి ఇంటి వద్ద ఉన్న విద్యార్థినిని గుర్తించి ఇంటర్మీడియెట్ చదువుకునేలా చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలా పూర్తి సహకారాలు అందిస్తుందని తల్లిదండ్రులకు చెప్పి భరోసా కల్పించారు.


జగనన్న విద్యాకానుకలు అందజేస్తున్న ఎంఈఓలు

స్పందనలో వినతుల వెల్లువ


సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న బాధితులు

మార్కాపురం: స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనకు డివిజన్‌లోని వివిధ ప్రాంతాల నుంచి అర్జీదారులు పోటెత్తారు. తమ సమస్యలపై సబ్‌కలెక్టర్ సేథుమాధవన్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఇటీవల తేలుకాటుకు గురై మరణించిన రవికిరణ్ తల్లిదండ్రులు కొండమ్మ, కోటేశ్వరరావు తమకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించాలని వినతిపత్రం ఇచ్చారు. పెద్దారవీడు మండలం అంబాపురం గ్రామానికి చెందిన డి కోటయ్య తాను సాగుచేసుకుంటున్న పొలాన్ని ఇతరులపై ఆన్‌లైన్ చేశారని తన పేరును మార్చాలని కోరారు. దోర్నాల మండలం కటకానిపల్లి గ్రామానికి చెందిన డి.వెంకటేశ్వర్లు తమ గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద పొలాన్ని కొన్నానని, అయితే తాను ఆ పొలాన్ని అమ్మలేదంటూ ఆక్రమించాడని సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

సబ్ కలెక్టర్‌కు వీఆర్ఓల సన్మానం


సబ్‌కలెక్టర్‌ను సన్మానిస్తున్న వీఆర్ఓలు

మార్కాపురం: మార్కాపురం సబ్‌కలెక్టర్ సేథుమాధవన్‌ను జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ అధ్యక్షుడు వైపీ రంగయ్య ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. రెవెన్యూ అధికారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సహ అధ్యక్షుడు ఎన్‌వీ భాస్కర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సుబ్బరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మహబూబ్‌బాషా, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, పలువురు వీఆర్ఓలు పాల్గొన్నారు.

కారు, బైకు ఢీ


ముండ్లమూరు: కారు, బైకు ఢీకొని ఇద్దరు యువకులకు స్వల్ప గాయాలైన సంఘటన మండల కేంద్రమైన ముండ్లమూరులో సోమవారం చోటుచేసుకుంది. విజయవాడ నుంచి ప్రొద్దుటూరు వెళ్తున్న కారు మార్గంమధ్యలో ముండ్లమూరు వద్ద ఎస్సీకాలనీ నుంచి ద్విచక్ర వాహనంపై రోడ్డుపైకి వస్తున్న పోకూరి శ్రీను, గొర్రెముచ్చు బ్రహ్మాజీలను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైకుపై వెళ్తున్న ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. కారు కింద బైకు ఇరుక్కుపోయి దెబ్బతింది.

అంగన్‌వాడీ కార్యకర్తలకు సన్మానం


కార్యకర్తను సన్మానిస్తున్న అధికారులు

యర్రగొండపాలెం: తాము చేస్తున్న వృత్తిలో ప్రతిభ కనబరిచిన అంగన్‌వాడీ కార్యకర్తలను సోమవారం ఘనంగా సన్మానించారు. సంకల్ప్ సప్తాహ్ యాస్పిరేషన్ బ్లాక్‌లో భాగంగా 10 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు చేసిన సేవలకు గుర్తింపుగా వారికి శాలువాలు కప్పి సన్మానించారు. డీఎల్‌డీవో బీవీఎస్ సాయికుమార్, సీడీపీవో పద్మావతి, సర్పంచ్ అరుణాబాయి, సూపర్‌వైజర్లు కె.హేమలత, ఎ.పద్మజ, శివలక్ష్మి పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్


తహసీల్దార్ మంజునాథరెడ్డి

మార్కాపురం రూరల్: మార్కాపురం తహసీల్దార్‌గా మంజునాథరెడ్డి సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జిగా ఉన్న పర్వీన్ థాయనకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశం నిర్వహించిన నూతన తహసీల్దార్ రెవెన్యూ సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. కాగా, మంజునాథరెడ్డి గతంలో మార్కాపురం ఎన్నికల డీటీగా విధులు నిర్వర్తించారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

గిద్దలూరు రూరల్: ప్రతి స్టాంపుపై ఒక్క రూపాయి ఉన్న దానిని రూ.20 పెంచినందుకు నిరసనగా రాష్ట్ర బార్ కౌన్సిల్ పిలుపు మేరకు న్యాయవాదులు సోమవారం పీఆర్ కాలనీ సమీపం కోర్టు ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ యాషిన్‌బాషా మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన రెండు రోజులు పాటు కోర్టుకు వెళ్లకుండా విధులు బహిష్కరించామన్నారు. మరో వారం రోజుల పాటు న్యాయవాదులు విధులకు హాజరు కాకుండా కోర్టు విధులకు దూరంగా ఉంటున్నట్లు తెలిపారు. పెంచిన న్యాయవాదుల సంక్షేమ స్టాంపు ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు వెంకటేశ్వరరావు, వెండిదండ్ల వెంకటరామిరెడ్డి, నాగేంద్రబాబు, ప్రకాష్‌రావు, ఉస్మాన్‌బాషా పాల్గొన్నారు.


కోర్టు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

పోస్టల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మార్కాపురం: పోస్టల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డివిజనల్ ప్రెసిడెంట్ సయ్యద్ సుబానీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రమణారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక తపాలా కార్యాలయం నందు రాష్ట్ర అఖిలభారత తపాలా ఉద్యోగుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. టార్గెట్ల పేరుతో సిబ్బందిని ఇబ్బంది పెట్టవద్దని విన్నవించారు. ఆఫీసులో ఏఎంసీ సర్వీసులను అందుబాటులోకి తేవాలని, నూతన కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని, ఎస్‌పీఎంలకు ఇబ్బంది లేకుండా ఏఎంసీ సర్వీసులను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. పెండింగులో ఉన్న సీఈఏ, టీఏ బిల్లులను వెంటనే పాస్ చేయాలని, స్టేషనరీని పూర్తిస్థాయిలో ఇవ్వాలని, సిబ్బంది కొరత సమస్యను పరిష్కరించాలన్నారు. సమావేశంలో యూనియన్ నాయకులు ప్రవీణ్‌రాజ్, అర్షద్‌ఖాన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


గేట్ మీటింగ్‌లో పాల్గొన్న పోస్టల్ సిబ్బంది